'సింగరేణి'ని కాజీపేట మీదుగా నడిపించాలి

- టౌన్ స్టేషన్‌లో హాల్టింగ్ ఎత్తివేతతో ప్రయాణికుల ఇబ్బందులు
- భద్రాది రాముడి పుణ్యక్షేత్రం, సింగరేణి కాలరీస్‌కు రైళ్లు లేక కష్టాలు
- కాజీపేట ప్రజలు సింగరేణి ఎక్కాలంటే వరంగల్‌కు వెళ్లాల్సిందే..

కాజీపేట టౌన్ స్టేషన్‌లో ఆగకుండా వెళ్తున్న సింగరేణి రైలు

కాజీపేట రైల్వే స్టేషన్

కాజీపేట, ఫిబ్రవరి 15 : భద్రాది రాముడి పుణ్యక్షేత్ర దర్శనం, సింగరేణి కాలరీస్‌కు వెళ్లే ప్రయాణికులు సింగరేణి ప్యాసింజర్ (మెమూ) రైలును కాజీపేట మీదుగా నడిపించాలని కోరుతున్నారు. కొంత కాలంగా భద్రాచలం రోడ్డు – బల్లార్షా, బల్లార్షా – భద్రాచలం రోడ్డు స్టేషన్‌ల మధ్య నడిచే ఈ రైలుకు రైల్వే అధికారులు కాజీపేట టౌన్ స్టేషన్‌లో హాల్టింగ్ ఎత్తివేశారు. దీంతో కాజీపేట పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. గతంలో సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ రైళ్లు కాజీపేటకు వచ్చి వెళ్లేవి. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజలు సింగరేణిలో ఎక్కాలంటే వరంగల్ రైల్వే స్టేషన్‌కు వెళ్లక తప్పడం లేదని వాపోతున్నారు. ఉత్తర, దక్షిణ భారత దేశానికి ముఖ ద్వారం, సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోనే రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్‌గా ఉన్న కాజీపేటను సీమాంధ్ర రైల్వే అధికారులు అన్ని విధాలా నిర్వీర్యం చేసేందుకు కుట్రకు తెర లేపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి టీఆర్ఎస్ ఎంపీలు రైల్వేశాఖపై ఒత్తిడి పెంచి కాజీపేట రైల్వే జంక్షన్ ఉనికిని కాపాడేందుకు టౌన్ స్టేషన్ ఏర్పాటు చేయించారు. అప్పటికే కాజీపేట జంక్షన్‌కు ప్రయాణికుల రద్దీ పెరగడం, ఫ్లాట్‌ఫారాలు ఖాళీ లేకపోవడం, డ్రైవర్లు మారడం, రైలింజన్ల మార్పు తదితర కారణాలతో రైళ్లు ఆలస్యం కావడంతో అప్పటి రైల్వే అధికారులు కొన్ని రైళ్లను టౌన్ స్టేషన్ మీదుగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. మూడేళ్ల క్రితం రైల్వే అధికారులు సింగరేణి ప్యాసింజర్ రైలుకు మెమూ కోచ్‌లను ఏర్పాటు చేసి నడిపిస్తున్నారు. గతంలో పాత ఐసీఎఫ్ బోగీలున్నప్పుడు రైలు డ్రైవర్లు వెళ్లేందుకు మధ్యాహ్నం మణుగూరు, సాయంత్రం సింగరేని ప్యాసింజర్ రైళ్లు ఉండేది. రాత్రి 9గంటలకు అక్కడికి చేరుకుని, తిరిగి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు ఇంటికి చేరేవాళ్లం. రాత్రి కాకతీయ రైలు ఉన్నా అన్నీ రిజర్వేషన్ బోగీలు.. పైగా ఆ రైలు కొత్తగూడేనికి అర్ధరాత్రి చేరుకుంటుంది.

సింగరేణి ఎక్కాలంటే వరంగల్‌కు వెళ్లాల్సిందేనా?

- సూరంపెల్లి శ్రీనివాస్, మడికొండ

కాజీపేట ప్రాంత ప్రజలు సింగరేణి ఎక్కాలంటే వరంగల్ రైల్వేస్టేషన్‌కు వెళ్లాల్సిందే. మా బంధువులందరూ కొత్తగూడెం ప్రాంతంలో ఉంటారు. నెలలో రెండు, మూడు సార్లు మా బంధువుల ఇండ్లల్లో జరిగే పండుగలు, శుభకార్యాలకు వెళ్లేవాళ్లం. గతంలో సామాన్య ప్రజలకు కొత్తగూడెం వరంగల్ రైల్వే స్టేషన్‌లో మారేవారు. మెమూ బోగీలు ఏర్పాటు చేశాక కాజీపేట టౌన్ స్టేషన్‌లోనే క్రూ చేంజ్ అవుతుండేది. దీంతో రైలుకు ఏలాంటి జాప్యం (ఆలస్యం) లేకపోయేది. ప్రస్తుతం సింగరేణిని కాజీపేట మీదుగా నడిపిస్తే ఇతర రైళ్లకు ఎలాంటి జాప్యం ఉండదని రైల్వే కార్మిక వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాంత ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రైల్వే ఉన్నతాధికారులు చొరవ చూపి తిరిగి సింగరేణి రైలును జంక్షన్ మీదుగా పునరుద్ధరించాలని కోరుతున్నారు.

కాజీపేట మీదుగా నడిపించాలి..

- బస్వ బొల్లికొండ యాదగిరి, కాజీపేట

కాజీపేట స్టేషన్ నుంచి గతంలో మాదిరిగా సింగరేణి ప్యాసింజర్ రైలును నడిపించాలి. భద్రాచలం రోడ్డు– బల్లార్షా మధ్య నడిచే ఈ రైలు కాజీపేట మీదుగా నడిచినప్పుడు మందలాది మంది సామాన్య ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేది. ప్రస్తుతం టౌన్ స్టేషన్‌లోనూ ఈ రైలుకు హాల్టింగ్ ఎత్తివేతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా ఎంపీలు జోక్యం చేసుకుని రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి, అన్ని సౌకర్యాలున్న కాజీపేట రైల్వే జంక్షన్ నుంచి సింగరేణిని తిరిగి నడిపించేలా చర్యలు తీసుకోవాలి.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కాంతమ్మ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 15 : కామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి సురేందర్‌రెడ్డి తల్లి కాంతమ్మ శనివారం మృతి చెందింది. కాంతమ్మ పార్థివ దేహానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూలమాలను వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పీఏసీఎస్ వైస్‌చైర్మన్ తిరుపతిరెడ్డి ఉన్నారు.

రూ. 10వేల విలువైన గుట్కాల పట్టివేత

గుట్కాలు, తంబాకు ప్యాకెట్లు చూపిస్తున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

కాజీపేట, ఫిబ్రవరి 15 : పట్టణంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శనివారం దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన తంబాకు, గుట్కాలు సీజ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ సీఐ బాబూలాల్ తెలిపిన వివరాల ప్రకారం.. పలు దుకాణాల్లో తంబాకు, గుట్కా ప్యాకెట్లను అక్రమంగా నిల్వ ఉంచినట్లు విశ్వనీయ సమాచారం వచ్చిందన్నారు. వడ్డేపల్లి ప్రాంతంలోని బత్తెన జేమ్స్ (26)కు చెందిన పాన్ షాపులో నిల్వ ఉంచిన దాదాపు రూ.10,920 విలువైన తంబాకు, గుట్కా ప్యాకెట్లు సీజ్ చేసినట్లు తెలిపారు. తదుపరి విచారణ కోసం నిందితుడిని కాజీపేట పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని చెప్పారు.

బాలసముద్రంలోని వెహికల్ షెడ్‌ను తనిఖీ చేస్తున్న అశ్విని తానాజీ వాకడే

యుద్ధప్రాతిపదికన వాహన మరమ్మతులు చేపట్టాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఫిబ్రవరి 15 : షెడ్‌లో ఉన్న వాహనాల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. శనివారం బాలసముద్రంలోని వెహికల్ షెడ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరమ్మతులు చేయాల్సిన వాహనాలతో పాటు షోరూం వర్క్‌షాపులకు తరలించిన భారీ వాహనాల వివరాలు అందించాలన్నారు. వెహికల్ షెడ్‌లో నిరుపయోగంగా పడి ఉన్న వాహనాల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఈఈ మహేందర్, శానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, ఏఈ ఫణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్ పాల్గొన్నారు. అలాగే సమగ్ర సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారు మళ్లీ నిర్వహించే సర్వేను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రేటర్ కార్పొరేషన్‌లో ఐదు ప్రజా పాలన కేంద్రాలు కాజీపేట సర్కిల్ కార్యాలయం, సుబేదారి వాటర్ ట్యాంక్, నక్కలగుట్ట వార్డు కార్యాలయం, అశోకా థియేటర్ ఎదరుగా ఉన్న మీ సేవ కేంద్రం, నయీంనగర్ మీ సేవ కేంద్రంతో పాటు కాశీబుగ్గ సర్కిల్ పరిధిలోని పోచమ్మమైదాన్ ఈ సేవ కేంద్రం, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, కరీమాబాద్ ఈ సేవ కేంద్రాల్లో వివరాలు అందజేయాలన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

కాజీపేట, ఫిబ్రవరి 15 : కాజీపేట పట్టణం బాలాజీనగర్‌లో కాలనీవాసులకు శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తపై మున్సిపల్ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకన్న తడి, పొడి చెత్త గురించి వివరించి, కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటేషన్ జవాన్లు సుశీల్‌కుమార్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

'మల్లికాంబ'లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి

హనుమకొండ, ఫిబ్రవరి 15 : బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో బధిర విద్యార్థుల కోసం మెంఫిస్ తెలుగు సమితి, న్యూజెర్సీ అమెరికా సహకారంతో కంప్యూటర్లు అందించామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి తెలిపారు. ఈ కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. మాటలు రాకున్నా బధిలరకు అవకాశం కల్పిస్తే అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కంప్యూటర్ ల్యాబ్ శారీరక, మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్న అనేక మంది విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కంప్యూటర్లు అందజేసిన మెంఫిస్ తెలుగు సమితికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మల్లికాంబ కేంద్రం నిర్వాహకులు బండా రామలీల, కోడం కల్యాణ్, తోపుచర్ల నిఖిల్, గువ్వ రాజేశ్, సతీశ్‌రెడ్డి, రూప్‌సింగ్, గణేశ్, రేవంత్ పాల్గొన్నారు.

పరిసరాల అపరిశుభ్రతపై అదనపు కలెక్టర్ సీరియస్

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై వెంకట్‌రెడ్డి ఆగ్రహం

వంటలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఆత్మకూరు, ఫిబ్రవరి 15 : గురుకుల పాఠశాలలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గూడెప్పాడ్ శివారులోని జ్యోతిబా పూలే సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? అని ప్రిన్సిపాల్ దామెర అనితను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

యువకుడికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న అశోక్

శాయంపేట ఫిబ్రవరి 15 : ప్రమాదవశాత్తు రైలు నుంచి కిందపడి కాళ్లు, చేతులు పోగొట్టుకున్న నిరుపేద యువకుడు కోగిల అరవింద్ కుటుంబానికి తెలంగాణ జాగృతి యువత రాష్ట్ర నాయకుడు, సామాజిక సేవకుడు అమ్మ అశోక్ శనివారం ఆర్థికసాయం అందించారు. దాతల సహకారంతో రూ.40 వేలు సేకరించి అతడి తల్లిదండ్రులు సుజాత, శంకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో కోగిల శరత్, గట్టు నవీన్, మంద రత్నాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన ఉండాలి

సురేంద్రమోహన్‌కు పూలమొక్క అందజేస్తున్న తిరుపతిరెడ్డి, నాగేంద్రకుమార్, శ్రీనివాస్

హసన్‌పర్తి, ఫిబ్రవరి 15 : విద్యార్థులకు చిన్నవయసు నుంచే ట్రాఫిక్, రహదారి భద్రతపై అవగాహన ఉండాలని రవాణాశాఖ కమిషనర్ సురేంద్రమోహన్ అన్నారు. హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో రహదారి భద్రత, ట్రాఫిక్ అవగాహన పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలన్నారు. రెజోనెన్స్, సర్వాంగ్య విద్యా సంస్థల చైర్మన్ నాగేంద్రకుమార్, కేఎస్ఆర్ పబ్లికేషన్స్ పవర్ ప్రింటర్ అధినేత శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం

ఆత్మకూరు, ఫిబ్రవరి 15 : ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం శనివారం తనిఖీలు చేపట్టింది. రాష్ట్ర పారా మెడికల్ బోర్డ్ సెక్రటరీ, వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను ఈ–ఔషధిలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వైద్యాధికారి శశికుమార్‌రెడ్డి, ఆయుష్ ఫార్మాసిస్టు హరిదాస్‌ను ఆదేశించారు. అవసరమైన మందులను జిల్లా కేంద్రంలోని సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్ నుంచి తెప్పించుకోవాలని, రికార్డులు సరిగ్గా నిర్వహించాలని, రోగులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ఇకపైన తరచూ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వార్షిక ఇండెంట్లు సిబ్బంది సమన్వయంతో పారదర్శకంగా పెట్టాలని సూచించారు. తనిఖీల్లో మహేశ్వరం వైద్యకళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సయ్యాద్ అహ్మద్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర, జిల్లా సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఇన్‌చార్జి, ఫార్మసిస్టు ఉప్పు భాస్కర్‌రావు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కుటుంబ వివరాల నమోదుకు మరో అవకాశం

హనుమకొండ, ఫిబ్రవరి 15 : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 28వ తేదీ వరకు ఈ అవకాశం ఉన్నదని, టోల్ ఫ్రీ నంబర్ 040–21111111కు ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు సమాచారం ఇస్తే ఎన్యుమరేటర్ వచ్చి కుటుంబ వివరాలు సేకరిస్తారన్నారు. అలాగే సమీపంలోని మండల, మున్సిపాలిటీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలోనూ నమోదు చేసుకోవచ్చన్నారు. సర్వే ఫారాలు http;// seeepcsurvey.cgg.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, ఈ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి వివరాలు నింపి ప్రజా పాలన కేంద్రాల్లో అందజేయాలని పేర్కొన్నారు.

టెన్త్ పరీక్షలపై అవగాహన

సుబేదారి, ఫిబ్రవరి 15 : పదో తరగతి వార్షిక పరీక్షలపై వడుప్సా ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ అంబేద్కర్ హాల్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్టు శ్రీధర్‌పాటి గోపి మాట్లాడుతూ.. టెన్త్ పరీక్షలకు కొద్ది రోజుల సమయం మాత్రమే ఉందని, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రిపేర్ కావాలన్నారు. వడుప్సా జిల్లా అధ్యక్షుడు సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాను టాప్‌లో నిలుపడానికి ప్రైవేట్ పాఠశాలలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వడుప్సా కోశాధికారి ముక్తీశ్వర్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

యువకుడికి సెల్‌ఫోన్ అందజేస్తున్న సీఐ సంతోశ్

ఆత్మకూరు, ఫిబ్రవరి 15 : ఆత్మకూరు గ్రామానికి చెందిన కొమ్ము ప్రేమ్‌సాయి శనివారం రాత్రి రూ. 38 వేల విలువైన సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో వెంటనే ఆత్మకూరు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. కేవలం 15 నిమిషాల్లో సీపీవో కార్యాలయం సహాయంతో లోకేషన్ ఆధారంగా ఫోన్‌ను గుర్తించి యువకుడికి సీఐ సంతోశ్, ట్రైనింగ్ ఎస్సై శ్రావణ్‌కుమార్ మొబైల్ అప్పగించారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవేపై అధికారుల సర్వే

పసరగొండలో గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం భూ సర్వే చేస్తున్న అధికారులు

దామెర, ఫిబ్రవరి 15 : మండలంలోని ఊరుగొండ, పసరగొండ గ్రామాల్లో నాగపూర్–విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం శనివారం అధికారులు భూ సర్వే చేపట్టారు. ఈ రెండు గ్రామాల రైతుల భూములకు సంబంధించి కొలతల ఆధారంగా రోడ్డు మ్యాప్‌ను సిద్ధం చేసి అందుకు అనుగుణంగా హద్దులను నిర్ణయించారు. భూ సర్వేలో ఎటువంటి ఇబ్బందులు తెలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొని హైవే నిర్మాణంలో భూములు కోల్పోయే రైతుల సమక్షంలో హద్దులు నిర్ణయించినట్లు పరకాల ఆర్డీవో నారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైన్‌షాపులో దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు

కమలాపూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని అంబాల వైన్స్ వద్ద జరిగిన ఘర్షణలో గోల్కొండ ఉదయ్ తేజ, అతడి స్నేహితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు శనివారం తెలిపారు. శీలం సందీప్ వైన్‌షాపు పర్మిట్ రూంలో మద్యం తాగుతున్నాడు. ఈ క్రమంలో గోల్కొండ ఉదయ్‌తేజ అతడి స్నేహితులు రెండు ఆటోల్లో వచ్చి హారన్ కొడుతున్నారు. దీంతో గంధసిరి నగేశ్ హారన్ ఎందుకు కొడుతున్నారని అనడంతో గొడవ మొదలైంది. గొడవను ఆపడానికి శీలం సందీప్ వెళ్లగా అతడిపై బీరు సీసాతో దాడి చేశారు. అక్కడే ఉన్న బోయిని నరేశ్, శీలం రాకేశ్ వచ్చి గొడవను ఆపేందుకు ప్రయత్నించగా ఉదయ్‌తేజ, అతడి స్నేహితులు కర్రలు, బీరు సీసాలతో దాడి చేసినట్లు తెలిపారు. శీలం సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో శివాని విద్యార్థుల విజయం

హసన్‌పర్తి, ఫిబ్రవరి 15 : ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో భీమారంలోని శివాని హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు, అలాగే జిల్లా స్థాయిలో ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించినట్లు కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి శనివారం తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర విజ్ఞాన నైపుణ్యం, సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీ పరీక్షలు దోహద పడుతాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో శివాని విద్యార్థులను ముందు వరుసలో నిలిపేందుకు తగిన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ర్యాంకు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, డైరెక్టర్లు చంద్రమోహన్, రాజు, ఎస్ రమేశ్, ఎన్ రమేశ్, మురళీధర్, సురేశ్, సంతోష్‌రెడ్డి అభినందించారు.

హిమాన్వికి రాష్ట్రస్థాయి అవార్డు..

హిమాన్వికి అవార్డు అందజేస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రాంచంద్రం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 15 : శ్రీనివాస్ రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్‌లో నక్కలగుట్ట ఎస్ఎంఆర్ స్కూల్ విద్యార్థి అర్షం హిమాన్వి లిండా రాష్ట్ర స్థాయిలో 3వ స్థానంలో నిలిచింది. శనివారం కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. వీసీ ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా హిమాన్వి అవార్డు అందుకున్నది. రిజిస్ట్రార్ రాంచంద్రం, ఎస్ఎంఆర్ స్కూల్ కరస్పాండెంట్ ముక్తీశ్వర్ హిమాన్విని అభినందించారు.

వారం రోజుల్లో కొత్త ఎఫ్ఎస్‌టీపీ ప్రారంభించాలి

మేయర్ గుండు సుధారాణి

వరంగల్, ఫిబ్రవరి 15 : స్మార్ట్‌సిటీ నిధులతో నూతనంగా నిర్మించిన 150 కేఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఎఫ్ఎస్‌టీపీలో వారం రోజుల్లో మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్రారంభించాలని మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. శుక్రవారం అమ్మవారిపేటలోని ఎఫ్ఎస్‌టీపీని సందర్శించారు. అక్కడ మానవ వ్యర్థాల శుద్ధీకరణ తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నిర్మించిన ఎఫ్ఎస్‌టీపీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్–2025 పోటీల్లో భాగంగా స్వచ్ఛత విధానాలు పాటించాలన్నారు. అమ్మవారిపేటలోని రెండు ఎఫ్ఎస్‌టీపీ కేంద్రాలను నిరంతరం నడిపించాలన్నారు. ఇళ్ల నుంచి సేకరించిన మానవ వ్యర్థాలను నేరుగా ఎఫ్ఎస్‌టీపీ ప్లాంట్లకు తలించాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్లు, క్లీనర్లు మానవ వ్యర్థాలను బహిరంగ ప్రాంతాల్లో డంప్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అమ్మవారిపేటలోని మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న మేయర్ గుండు సుధారాణి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

HOUSE FOR SALE
★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

వృద్ధాశ్రమము
★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

HOUSE FOR SALE
★45 చ.గ.ల G+2 ఫర్నిషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.
NTW-6554

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్

హనుమకొండ/శాయంపేట/ఎల్కతుర్తి/హసన్‌పర్తి, ఫిబ్రవరి 15 : బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా శనివారం బాలసముద్రంలోని